ప్రపంచకప్‌లో నేడు

ఆస్ట్రేలియా X బంగ్లాదేశ్

వేదిక : పుణె , సమయం : ఉ: 10.30

ఇంగ్లాండ్ X పాకిస్తాన్

వేదిక : కోల్‌కత , సమయం : మ: 2.00

స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

సఫారీ జోరు

అఫ్గనిస్థాన్‌పై దక్షిణాఫ్రికా గెలుపు

ఛేదనలో వాండర్ డుసెన్ మెరుపులు

నవతెలంగాణ-అహ్మదాబాద్

సెమీఫైనల్ ముంగిట సఫారీ జోరు కొనసాగించింది. గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్‌లో అఫ్గనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 245 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 47.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ వాండర్ డుసెన్ (76 నాటౌట్, 95 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో కదంతొక్కాడు. టెయిలెండర్ ఫెలుక్‌వయో (39 నాటౌట్, 37 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), ఓపెనర్ క్వింటన్ డికాక్ (41, 47 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 244 పరుగులకు కుప్పకూలింది. 50 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ నాణ్యమైన బౌలర్లను ఎదుర్కొని మంచి స్కోరు నమోదు చేసింది. అజ్మతుల్లా ఓమర్‌జాయ్ (97 నాటౌట్, 107 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఛేదనలో చెలరేగిన వాండర్ డుసెన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. అఫ్గనిస్థాన్, దక్షిణాఫ్రికా తలపడిన ఈ మ్యాచ్‌లోనే రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 491 పరుగులు నమోదయ్యాయి. ఈ రెండు జట్ల ముఖాముఖీలో ఇదో రికార్డు. గ్రూప్ దశలో ఏడో విజయంతో దక్షిణాఫ్రికా రెండో స్థానంతో సెమీస్‌లో అడుగుపెట్టగా.. ఐదో పరాజయంతో అఫ్గనిస్థాన్ ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది.

డుసెన్ దూకుడు : ఛేదనలో దక్షిణాఫ్రికా దంచికొట్టింది. అఫ్గనిస్థాన్ పేసర్లు, స్పిన్నర్లు క్రమశిక్షణతో బంతులు వేయటంతో సఫారీ బ్యాటర్లు కాస్త ఆచితూచి ఆడారు. ఓపెనర్లు క్వింటన్ డికాక్ (41), తెంబ బవుమా (23)లు తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించి శుభారంభం అందించారు. ఓపెనర్లు సహా ఎడెన్ మార్క్‌రామ్ (25), హెన్రిచ్ క్లాసెన్ (10), డెవిడ్ మిల్లర్ (24) వికెట్ చేజార్చుకున్నా.. మరో ఎండ్‌లో వాండర్ డుసెన్ (76 నాటౌట్) అజేయంగా నిలిచాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిసిన డుసెన్ ఆఖరు వరకు క్రీజులో నిలిచి సఫారీలకు విజయాన్ని అందించాడు. టెయిలెండర్ ఫెలుక్‌వయో (39 నాటౌట్) చివర్లో డుసెన్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో 47.3 ఓవర్లలోనే దక్షిణాఫ్రికా గెలుపొందింది. అఫ్గనిస్థాన్ బౌలర్లలో మహ్మద్ నబి, రషీద్ ఖాన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

సంక్షిప్త స్కోరు వివరాలు :

అఫ్గనిస్థాన్ ఇన్నింగ్స్ : 244/10 (అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 97, రెహమత్ షా 26, గెరాల్డ్ 4/44, కేశవ్ మహరాజ్ 2/25)

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ : 247/5 (వాండర్ డుసెన్ 76, డికాక్ 41, ఫెలుక్‌వయో 39, మహ్మద్ నబి 2/35)

రచిన్‌కు ఐసీసీ అవార్డు

వరల్డ్‌కప్‌లో కివీస్ స్టార్ జోరు

దుబాయ్ : న్యూజిలాండ్ యువ క్రికెటర్ రచిన్ రవీంద్ర కెరీర్ తొలి ఐసీసీ పురస్కారం దక్కించుకున్నాడు. 23 ఏండ్ల రచిన్ రవీంద్ర 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో దుమ్మురేపుతున్నాడు. ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచుల్లో అదరగొట్టిన రచిన్ రవీంద్ర ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ (అక్టోబర్) నిలిచాడు. అక్టోబర్‌లో రచిన్ రవీంద్ర 81.20 సగటుతో 406 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్‌పై 123, ఆస్ట్రేలియాపై 116 పరుగులతో మెరుపు శతకాలు బాదాడు. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ మాథ్యూస్ ఐసీసీ ఉమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలిచింది. అక్టోబర్‌లో ఆసీస్‌పై 155 సగటుతో 310 పరుగులు చేసింది మాథ్యూస్. మెన్స్ విభాగంలో జశ్‌ప్రీత్ బుమ్రా, క్వింటన్ డికాక్‌లను వెనక్కి నెట్టి రచిన్ రవీంద్ర అవార్డును దక్కించుకున్నాడు.

ఇంగ్లాండ్, పాక్ ఢీ నేడు

కోల్‌కత : ఐసీసీ ప్రపంచకప్‌లో పాకిస్తాన్, ఇంగ్లాండ్ గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌కు సిద్ధమయ్యాయి. ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించగా.. పాకిస్తాన్ సాంకేతికంగా ఆశలు నిలుపుకుంది. ఈడెన్‌గార్డెన్స్‌లో నేడు డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను పాక్ కనీసం 290 పరుగుల తేడాతో ఓడించాలి. లేదంటే, ఇంగ్లాండ్‌ను 150 పరుగులకు పరిమితం చేసి ఆ లక్ష్యాన్ని 3.4 ఓవర్లలో ఛేదించాలి. అప్పుడే న్యూజిలాండ్ నెట్ రన్‌రేట్‌ను పాక్ అధిగమించగలదు. తొలుత బ్యాటింగ్ చేసి 400-450 పరుగులు చేసి, బౌలర్లు అద్భుతం చేస్తేగానీ పాకిస్తాన్‌కు అవకాశాలు లేవు. మరో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో బంగ్లాదేశ్ తలపడనుంది. సెమీస్ ముంగిట మరో విజయంపై ఆసీస్ కన్నేయగా.. విజయంతో వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమించాలని బంగ్లాదేశ్ భావిస్తోంది.

జాతీయ చెస్ చాంప్ సంహిత

హైదరాబాద్ : అండర్-9 బాలికల జాతీయ చెస్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ చిన్నారి సంహిత పుంగవనం చాంపియన్‌గా నిలిచింది. ఇటీవల జార్ఖండ్‌లో ముగిసిన జాతీయ టోర్నమెంట్‌లో సంహిత ఓవరాల్‌గా 11 రౌండ్లలో పది పాయింట్లు సాధించింది. చివరి రౌండ్లో తమిళనాడు ప్లేయర్, టాప్ సీడ్ శ్రావణికిపై మెరుపు విజయం సాధించింది. నల్ల పావులతో మొదలెట్టిన సంహిత 35 ఎత్తుల్లోనే శ్రావణికను చిత్తు చేసి విజేతగా అవతరించింది. అండర్-9 జాతీయ చాంప్‌గా నిలిచిన సంహితను తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కె.ఎస్ ప్రసాద్ అభినందించారు.

శ్రీలంక బోర్డుపై ఐసీసీ వేటు

దుబాయ్ : శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ)పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వేటు వేసింది. ప్రపంచకప్ వైఫల్యంతో శ్రీలంక క్రికెట్ బోర్డును తొలుత ఆ దేశ ప్రభుత్వం రద్దు చేసింది. బోర్డు తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం క్రికెట్ బోర్డులు స్వతంత్రంగా వ్యవహరించాలి. శ్రీలంక క్రికెట్ బోర్డులో ప్రభుత్వం జోక్యం కారణంగా ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

ఐపీఎల్‌కు పంత్ సిద్ధం

ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ గంగూలీ

న్యూఢిల్లీ : కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయం నుంచి బయటపడిన యువ క్రికెటర్ రిషబ్ పంత్ 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడతాడని ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ సౌరవ్ గంగూలీ అన్నారు. బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో సాధన చేస్తున్న రిషబ్ పంత్ మ్యాచ్ ఫిట్‌నెస్ స్థాయికి అతి చేరువలో ఉన్నాడని సమాచారం. 'రిషబ్ పంత్ ఇప్పుడు బాగున్నాడు. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్‌లో పంత్ ఆడతాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాయకత్వం వహిస్తాడు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ శిక్షణ శిబిరంలో పంత్ ప్రాక్టీస్ చేయటం లేదు. అందుకు చాలా సమయం ఉంది. ఇక్కడ జట్టు గురించి చర్చిస్తున్నాం. పంత్ జట్టుకు నాయకుడు. వచ్చే ఆటగాళ్ల వేలంపై పంత్ తన ఆలోచనలను పంచుకున్నాడు' అని సౌరవ్ గంగూలీ తెలిపారు. ఢిల్లీ క్యాపిటల్స్ శిక్షణ శిబిరం గురువారం కోల్‌కతలోని జాదవ్‌పుర్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో ఆరంభమైంది. ఈ సందర్భంగా ట్రైనింగ్ క్యాంప్‌కు రిషబ్ పంత్ హాజరయ్యాడు.

నవచిత్రం

నా సినిమాలకు నా సినిమాలే పోటీ : బాలకృష్ణ

బాలకృష్ణ 'భగవంత్ కేసరి' చిత్రం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని బాక్సాఫీస్ కా షేర్‌గా నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలక పాత్ర పోషించిన ఈ సినిమా ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ ద్వారా దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, అభిమానులు, ప్రేక్షకులు, విమర్శకులందరి ప్రశంసలు అందుకుని అఖండ విజయం సాధించింది.

'భగవంత్ కేసరి' వన్ ఇయర్ జర్నీ ఈ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. అద్భుత విజయంతో షీల్డ్స్ ప్రజెంట్ చేయడం ఆనందంగా ఉంది.

- దర్శకుడు అనిల్ రావిపూడి

ఈ సినిమాకి ఇంత ఘన విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు, బాలయ్య ఫ్యాన్స్‌కు ధన్యవాదాలు. ఈ విజయం మాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.

- నిర్మాతలు

సాహూ గారపాటి, హరీష్ పెద్ది

రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ బాక్సాఫీస్ కా షేర్ సెలబ్రేషన్‌ని ఘనంగా నిర్వహించింది. దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్ర బృందానికి షీల్డ్స్ అందించారు. అంబికా కృష్ణ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు.

బాలకృష్ణ మాట్లాడుతూ,'మూడు తరాల ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు, అభినందిస్తున్నారంటే అది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. మంచి కథలను పరిచయం చేస్తే విజయం తప్పక వరిస్తుందనడానికి ఈ సినిమా ఓ నిదర్శనం. నా సినిమాలతో నా సినిమాలకే పోటీ. ఒక మంచి సందేశం చెప్పాలంటే సినిమానే గొప్ప మాధ్యమం. ఇది భాద్యతగా భావించి వెంటనే ఈ కథని ఒప్పుకున్నాను. ఈ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ సినిమా త్వరలో హిందీలో రాబోతుంది. హిందీలో కూడా మొట్టమొదటి సారి డబ్బింగ్ చెప్పాను. హిందీపై తెలుగు వారికి ఉన్న భాష్ పటిమ, సత్తా ఏమిటో ఈ చిత్రం తప్పకుండా నిరూపిస్తుంది. అందులో సందేహమే లేదు' అని తెలిపారు.

'భగవంత్ కేసరి' దీపావళి చిచ్చుబుడ్డిలా వెలుగుతూనే ఉంది. అన్నీ థియేటర్స్‌లో ఇంకా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతూనే ఉంటుంది. ఆ వెలుగు నిర్మాతల కళ్ళలో కనిపిస్తోంది. బాలయ్యకి కాలాలతో సంబంధం లేదు. ఏ కాలంలోలైన జై బాలయ్య నినాదం ఒకే మంత్రంలా వినిపిస్తుంది. బాలయ్య విజయపతాకం ఎప్పుడూ ఇలా ఎగురుతూనే ఉండాలి' అని కె.రాఘవేంద్రరావు అన్నారు.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN : U65923K12010PIC039179

నమోదిత కార్యాలయం: IV/470A (పాతది) W/638A (కొత్తది) మణప్పురం హౌజ్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567

కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్లా రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర **ఫోన్ నెం.** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నంబర్/శాఖ	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	మిగిలిన మొత్తం పంపబడిన డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత నోటీసు తేది
1	శంకర్ కొరుపు, శైలజ చిట్టిమల్ల, నర్సింహ నిమ్మల, ఎస్ఎల్ఎపి0111007292/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్డు	ఇంటి నెం.14-34, రసూల్‌గూడెం, అయిటిపామూల, కట్టంగూర్ మండలం, స్కూల్ దగ్గర, పి.ఓ. కట్టంగూర్, నల్లగొండ, తెలంగాణ, పిన్: 508205	16-08-2023 Rs. 3,09,909/-	06-11-2023

తేది: 11,నవంబర్, 2023 సం/-

ప్రదేశం: తెలంగాణ **అధీకృత అధికారి**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఫ్‌సి టవర్, ఆంధేరి-కుర్లా రోడ్, ఆంధేరి (తస్ట్), ముంబయి-400059, ఇండియా.

బ్రాంచ్ ఆఫీసు: రెండో అంతస్తు., ప్లాట్ నెం.141, విడిఓ కాలనీ, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001.

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకోబడినది, అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఒకవేళ ఉన్నచో	బకాయి ఉన్న మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేది & సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	నేలపట్ల ఉపేందర్ (రుణగ్రహీత) నేలపట్ల సావిత్రి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెంబర్: NHKHA00001263049	ఇంటి నెం.8 1 272, పాత నెం.15 18 272, ప్లాట్ నెం.8 పార్ట్ మరియు 9పార్ట్, హనాపురం హవేలి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం జిల్లా, హనాపురం హవేలి ఎన్ఎ, ఖమ్మం, తెలంగాణ-507001.	రూ. 32,10,300/- 30, అక్టోబర్, 2023	Rs. 45,25,939/- Rs. 4,52,600/-	04, డిసెంబర్, 2023 తేదీన ఉ.11.00గం. నుంచి మ.3.00గం. వరకు	19, డిసెంబర్,2023 మ.02.00గం. నుంచి మ.03.00 గం. వరకు

ఆన్‌లైన్ వేలం అనునది మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ యొక్క వెబ్‌సైట్ (**యూఆర్ఎల్ లింక్**-https://BestAuctionDeal.com) పై నిర్వహించబడును. తాకట్టు దారులు/సోదీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను **18,డిసెంబర్, 2023న సా.5.00గం.లకు** ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లెనిచో ఈ సెక్యూర్డు అసెట్ షెడ్యూల ప్రకారం విక్రయించబడును.

నిర్దేత బిద్దరుదారులు ధరావత్తు (ఈఎండి)ను అర్‌టిజిఎస్/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ రిఫర్ చేయండి) **18,డిసెంబర్, 2023న సా.04.00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, రెండో అంతస్తు, ప్లాట్ నెం.141, విడిఓ కాలనీ, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001** వారికి సమర్పించాలి. దయచేసి గమనించాలి, నిర్దేత బిద్దరుదారులు వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్‌ను దాఖలు చేయనియెడల, అపుడు టెందరు పత్రాల సంతకంచేసిన కాపీని **18,డిసెంబర్, 2023న సా.05.00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, రెండో అంతస్తు, ప్లాట్ నెం.141, విడిఓ కాలనీ, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001** వారికి సమర్పించాలి. ధరావత్తును **ఖమ్మం** వద్ద చెల్లించబడునట్లు **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-అక్షన్"** వారిపేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెందర్లు దాఖలుకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు దయచేసి **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **022-69974300** పై సంప్రదించండి లేదా **సేల్స్ & మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్** వారిని సంప్రదించాలి.

ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు అధికారం అధీకృత అధికారికి ఉంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి దర్శించండి: https://www.icicihfc.com/

తేది: 11, నవంబర్, 2023 **అధీకృత అధికారి**

ప్రదేశం: ఖమ్మం **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచ్ కార్యాలయం : D.No 5-4-134/A3, 2వ అంతస్తు, JB ప్లాజా, ప్రకాశం బజార్, నల్గొండ-508001

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు - 2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), రిజిస్టర్డ్ కార్యాలయం, మహీంద్రా టవర్స్, 4వ అంతస్తు, Dr.G.M.భోసలే మార్గ్, వర్లి, ముంబై 400 018 ఇండియా వద్ద మరియు బ్రాంచి కార్యాలయం- D.No 5-4-134/A3, 2వ అంతస్తు, JB ప్లాజా, ప్రకాశం బజార్, నల్గొండ-508001 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13 (12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటిసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూ.లు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం ప్రకారంలో మాకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి/ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత/లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించబడినది.

వ. నెం	అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.	రుణ గ్రహీత /సహ-రుణ గ్రహీత /హామీదారు(లు)	డిమాండ్ నోటీస్ తేదీ	డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం	స్వాధీన పరచుకున్న తేదీ	స్థిరాస్తి వివరణ
1	XRESNLG 00713250, Finid:874852	చామకూరి శ్రీను తండ్రి చెన్నయ్య (రుణగ్రహీత), చామకూరి సరిత (సహ-రుణగ్రహీత) ఇరువురి R/o. సర్వే నెం. 290, ఇంటి నెం. 5-20, నర్సింగ్ బట్లా గ్రామం, నల్గొండ జిల్లా, తెలంగాణా-508001. కొట్ట యాదయ్య తండ్రి నారాయణ (హామీదారు) R/o. ఇంటి నెం. 2-51 నర్సింగ్ బట్లా, నల్గొండ తెలంగాణా-508001	11/11/2022	రూ. 1,55,072/- (రూ. లక్షా యాభై ఐదు వేల డెబ్భై రెండు మాత్రమే)	07-11-2023	నర్సింగ్ బట్లా గ్రామం, నల్గొండ జిల్లా, తెలంగాణా-508001.వద్ద సర్వే నెం. 290, యూనిట్ యొక్క ప్లింత్ ఏరియా:100, ఏరియా ఆఫ్ ల్యాండ్ (చ.అ.)396, ఇంటి నెం. 5-20, సంపూర్ణ ఆస్తి సరిహద్దులు: **పడమర:** రాపోల్ల కలశం గారి ఇల్లు, **తూర్పు:** వనం వెంకట్రాది గారి ఇల్లు, **దక్షిణం:** వనం వెంకటాద్రి గారి వ్యవసాయ భూమి, **ఉత్తరం:** రోడ్డు.
2	XRESNLG 00754602, Finid:931331	పుట్ట పెద్దలు తండ్రి రామచంద్ర (రుణగ్రహీత), పుట్ట రాములమ్మ (సహ-రుణగ్రహీత) ఇరువురి R/o. సర్వే నెం. 290, ఇంటి నెం. 6-11, నర్సింగ్ బట్ల, నల్గొండ, తెలంగాణా-508001 పుట్ట సత్తయ్య తండ్రి తిరపతయ్య, (హామీదారు) R/o ఇంటి నెం. 5-30/2, నర్సింగ్ బట్ల, నల్గొండ, తెలంగాణా-508001.	11/11/2022	రూ. 1,57,006/- (రూ. ఒక లక్ష యాభై ఏడు వేల ఆరు మాత్రమే)	07-11-2023	నర్సింగ్ బట్లా గ్రామం, నల్గొండ తెలంగాణా- 508001. వద్ద సర్వే నెం.290, యూనిట్ యొక్క ప్లింత్ ఏరియా: 49, ఏరియా ఆఫ్ ల్యాండ్ (చ.అ.) 112, ఇంటి నెం. 6-11, సంపూర్ణ ఆస్తి సరిహద్దులు: **పడమర:** పుట్ట చర్లద్రయ్య గారి ఇల్లు, **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **ఉత్తరం:** గట్టు శంకరయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** దేగల సుగుణమ్మ గారి ఇల్లు.
3	XRESNLG 007131 76, Finid:873361	కంభం రమేష్ తండ్రి ముత్తయ్య(రుణగ్రహీత), కంభం ముత్తయ్య, కంభం నర్సమ్మ (సహ-రుణగ్రహీతలు) అందరి R/o ఇంటి నెం. 6-92, నర్సింగ్ బట్ల గ్రామం, నల్గొండ, తెలంగా